నిత్య అన్నదానానికి రూ.2 లక్షలు విరాళం

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానానికి సోమవారం దాతల ద్వారా రూ.2 లక్షలు విరాళం అందినట్లు దేవస్థానం సూపరింటెండెంట్ వాసు తెలిపారు. చెన్నై ఎస్.ఆర్.కె.ఇన్ఫ్రాకు చెందిన వి.రాజేష్ రూ.1,00,000 లక్షలు, అలాగే విజయవాడకు చెందిన నాగ భార్గవి కుటుంబ సభ్యులు రూ.1,00,116లు విరాళంగా అందజేశారు. ఈ మేరకు దేవస్థానం అధికారులు దాతలకు స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

సిఐటియు జెండా రెపరెపలు

ప్రజాశక్తి- పలమనేరు

సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు సందర్భంగా ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు సిఐటియు అనుబంధ సంఘాల సభ్యులు వారి ఇళ్లపై సిటు జెండాలను సోమవారం ఎగరవేశారు. చిత్తూరు జిల్లాలో పలమనేరు, గంగవరం, ఎస్ఆర్ పురం, పుంగనూరు, కుప్పం తదితర ప్రాంతాల్లో సిటు అనుబంధ సంఘాల కార్మికులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పలమనేరులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్త ఆధ్వర్యంలో పలుచోట్ల జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అలాగే ఎస్ఆర్‌పురంలో జిల్లా అధ్యక్షులు విజయ ఆధ్వర్యంలో ఆటోస్టాండ్ తదితరచోట్ల జెండా ఆవిష్కరణ చేశారు.

నాటు బాంబు పేలిన ఘటనపై
డీఎస్పీ విచారణ


సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం మండలం ఎర్రమన్ను గుంతలు సమీపంలో ఆదివారం సాయంత్రం నాటు బాంబు పేలి చిన్నతంబి తీవ్రంగా గాయపడిన ఘటనకు సంబంధించి కుప్పం డిఎస్‌పి పార్థసారథి, అర్బన్ సీఐ శంకరయ్య విచారణ చేపట్టారు. ఎర్రమన్ను గుంతలు సమీపంలో ఘటనా స్థలాన్ని పరిశీలించడంతో పాటు స్థానికులను విచారించారు. అదేవిధంగా కుప్పం పిఈఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నతంబి, అతని కుటుంబ సభ్యులను పోలీసులు విచారించారు. ఎవరో అడివి జంతువుల కోసం పెట్టిన నాటు బాంబును చిన్నతంబి ఓపెన్ చేయడంతో అది పేలి తీవ్రంగా గాయపడినట్లు కుటుంబ సభ్యులు పేర్కొనగా దీనిపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేశారు. అయితే అడవి జంతువుల కోసం చిన్నతంబి నాటు బాంబు తయారు చేస్తుండగా అది పేలినట్లు పోలీసులు విచారణలో తేలింది. ఈ ఘటనపై కుప్పం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు నగరపాలక పరిధిలో 13వ వార్డు మాపాక్షి గ్రామంలో నూతనంగా నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే, మేయర్ అముదతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే ప్రజల మౌలిక సదుపాయాలను, అవసరాలను తీర్చేలా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. ఇక్కడ నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. త్వరలో మరో రెండు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలను ప్రారంభిస్తామన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో 14 విలేజ్ హెల్త్‌క్లినిక్కు, మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల ఆధునీకరణ, నిర్మాణానికి రూ.3.84 కోట్ల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. అనంతరం మాపాక్షి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కార్పొరేటర్ బాబు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమి పూజ

ప్రజాశక్తి- పూతలపట్టు: చిత్తూరు -నాయుడుపేట జాతీయ రహదారి నుంచి వావిలతోట పంచాయతీలోని లక్ష్మయ్య ఊరు వరకు తారు రోడ్డు వేయనున్నారు. ఈ క్రమంలో సోమవారం టిడిపి చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి గంగారపు గోపి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా అధ్వానంగా ఉన్న రహదారి వలన ప్రజల అవస్థలకు ఉపశమనం లభిస్తుందడంతో సుమారు 12 గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోపి సేవలను కొనియాడుతున్నారు.

సర్వేలను సకాలంలో పూర్తి చేయండి: ఎంపీడీవో

ప్రజాశక్తి- సోమల: మండలంలోని పంచాయతీల పరిధిలో ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని, పన్నుల వసూలను వేగవంతం చేయాలని ఎంపీడీవో సివిఎస్‌వి ప్రసాద్ సిబ్బందిని కోరారు. సోమవారం సమావేశ మందిరంలో కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది హాజరు సకాలంలో వేయాలని, పారిశుధ్యంపై దృష్టి సారించి పేడ దిబ్బలు పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. అలాగే ఓవర్ హెడ్ ట్యాంకులు గ్రౌండ్ లెవెల్ ట్యాంకులు 15 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని, స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలని, ఇంటి పన్నుల వసూలు చేసి పంచాయతీ ఆర్థిక పురోగతికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జీఎస్డబ్ల్యూఎస్ అధికారి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీదేవి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

అమరజీవి త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం

పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి

కలెక్టరేట్‌లో నివాళి అర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అమరజీవి పొట్టిశ్రీరాములు 73వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సోమవారం కలెక్టరేట్ వివేకనంద కార్యాలయం ఆవరణలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు తెలుగుజాతికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ప్రాణత్యాగంతో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని, యావత్ తెలుగుజాతికి పొట్టిశ్రీరాములు నిత్యస్మరణీయులని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ మోహన్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే జిల్లా ఎస్‌పి తుషార్ డూడి జిల్లా ఆర్మ్డ్ రిజర్వు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏ.ఆర్. డిఎస్‌పిలు చిన్ని కృష్ణ, మహబూబ్ బాష, ఆర్‌ఐ ఎంటిఓ చంద్రశేఖర్ నివాళులు అర్పించారు.

కుప్పం: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రమని మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వస్త్ర కుల క్షత్రియ డైరెక్టర్ వేణు, కౌన్సిలర్ సోమశేఖర్, వాణిజ్య విభాగ అధ్యక్షుడు గిరిధర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు రాజేష్, కృష్ణ, ప్రవీణ్, దేవా, రాజు పాల్గొన్నారు.

విజయపురం (నగరి): ఆంధ్రరాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు వారందరికీ చిరస్మరణీయుడని ప్రభుత్వ డిగ్రీకళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్‌రాజు అన్నారు. సోమవారం పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తహసీల్దార్ కార్యాయలంలో తహశీల్దార్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆర్‌ఐ, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సోమల: సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. రాష్ట్ర అవతరణ కోసం ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని నిరాహార దీక్ష చేసి అసువులు బాసారని అలాంటి మహానుభావుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గౌతమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి భక్తుడికి దర్శనం కల్పించాలి: చైర్మన్

ఆలయ పరిసరాల్లో చైర్మన్, ఈవో తనిఖీలు

ప్రజాశక్తి- ఐరాల: కాణిపాకంకు వచ్చే ప్రతి భక్తుడికి వరసిద్ధి వినాయక స్వామి దర్శనం కల్పించాలని ఆలయ చైర్మన్ మణి నాయుడు, ఈవో పెంచల కిషోర్ తెలిపారు. సోమవారం దేవస్థానం ఆవరణలోని ఆస్థాన మండపంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, హోంగార్డులు, సెక్యూరిటీ గార్డులు, అర్చకులు వేద పండితులతో విడివిడిగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్, ఈవో మాట్లాడుతూ సిబ్బంది ప్రతి భక్తుడిలోనూ దేవుని చూడాలని, ప్రతి భక్తుడికి తృప్తికరమైన దర్శనం కల్పించాలని సిబ్బందికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఆన్‌లైన్ దర్శనాలు, సేవలను, అందుబాటులో తీసుకువచ్చామని దీనిని ప్రతి భక్తుడికి తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులతో మర్యాదతో ప్రవర్తించాలని హోంగార్డులకు తెలియజేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు రవీంద్రబాబు, ధనంజయ, ప్రసాద్, ధనపాల్, సూపరింటెండెంట్లు, అర్చకులు పాల్గొన్నారు.

చైర్మన్, ఈవో ఆకస్మిక తనిఖీలు

సోమవారం దేవస్థానం ఆవరణలో చైర్మన్ మణి నాయుడు, ఈవో పెంచల కిషోర్ పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొదట ఆలయ పుష్కరిణి మార్చు స్థలాన్ని పరిశీలించి తర్వాత బస్టాండు పరిసర ప్రాంతాలలో అనవసరంగా ఉండే తోపుడు బండ్లను అక్కడ నుంచి తీసేయమని సూచించారు. క్రమపద్ధతిలో నిర్వహించుకునే వారికి తోపుడు బండ్ల నిర్వహించుకునేందుకు హక్కు కల్పించినట్టుగా తెలిపారు. ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. లడ్డు పోటు, పడితరం స్టోరులను పరిశీలించారు. లడ్డు పోటులో భక్తులకు రుచికరమైన నాణ్యమైన ప్రసాదాన్ని అందించేలాగా తయారు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈఈ వెంకటనారాయణ, ఏఈఓ ధనంజయ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న డాక్టర్ సునీల్ రాజ్

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్‌చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన గ్లోబల్ లీడర్షిప్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ క్రికెటర్ వీరేందర్ సెహ్వాగ్ చేతుల మీదుగా డాక్టర్ సునీల్ రాజ్ అవార్డు అందుకున్నారు. సాంకేతిక విద్యలో నాణ్యత ప్రమాణాల పెంపు, విద్యార్థి కేంద్రీకృత బోధన, సంస్థాగత అభివృద్ధిలో ఆయన చేసిన కృషికి అవార్డు అందుకున్నారు. డాక్టర్ సునీల్ రాజ్ నాయకత్వంలో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యా ప్రమాణాలు, అక్రిడిటేషన్ స్థాయిలు మెరుగుపడగా పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతుంది. సునీల్ రాజ్ ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడం పట్ల కళాశాల అధ్యాపకులు, సిబ్బందితోపాటు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందిస్తున్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

పిజిఆర్ఎస్‌కు 293 వినతులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌ఓ మోహన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారవేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్‌ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మొత్తంగా 293 అర్జీలు రాగా ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ, సర్వే డిపార్ట్మెంట్ 204, పంచాయతీరాజ్ శాఖ 4, పోలీస్‌శాఖ 14, డ్వామా పీడీ 3, విద్యాశాఖ 4, డిపిఓ 4, వైద్య ఆరోగ్యశాఖ 2, హార్టికల్చర్ 1, డిఆర్డిఏ పీడీ 28, సివిల్ సప్లై 4, విద్యుత్ శాఖ 2, సర్వశిక్షణ అభియాన్ 2, హౌసింగ్ 6, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 2, వాటర్ రిసోర్సెస్ 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2, సిపిఓ 2, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 2, రోడ్లు, భవనాల శాఖ 2, ఎస్‌సి కార్పొరేషన్ 3 అర్జీలను కలెక్టర్‌కు అందజేశారు.

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

సమస్యలను అలసత్వం చేయకండి : ఎస్పీ

చిత్తూరు అర్బన్: ప్రజాఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన 43 ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్‌పి తుషార్ డూడి ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పనిచేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు ఎస్‌పి, డిటిసి డీఎస్పీ జె.రాంబాబును కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యమని ఎస్‌పి తెలిపారు. ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మొత్తం 43 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు చీటింగ్ 3, కుటుంబ తగాదాలు 5, వేధింపులు 3, భూ తగాదాలు 10, ఇంటి తగాదాలు 5, డబ్బు తగాదాలు 8, ఆస్తి తగాదాలు 9 అర్జీలు అందాయి.

అర్జీదారుల సమస్యలు వింటున్న ఎస్పీ తుషార్ డూడి

వేగంగా పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారం

చిత్తూరు అర్బన్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందే వినతులను వేగంగా పరిష్కరించాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజాసమస్యలను సావధానంగా విని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజలు అందించిన వినుతులపై క్షేత్రస్థాయిలో పరిశీలనచేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం 1, ప్రజారాజ్య విభాగం 4 మొత్తం 5 వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పి.లోకేష్, ఏఈ వెంకటరామిరెడ్డి, ఆర్వో గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రతి ఒక్కరూ ఇంధనం పొదుపు చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ కార్యక్రమం అనంతరం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు -2025 గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్తును పొదుపుగా వినియోగిస్తే ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. గృహపకరణాలలో మూడు, అంతకంటే ఎక్కువ నక్షత్రాలు ఉన్న వస్తువులను వినియోగిస్తే 30శాతం పైగా విద్యుత్తు పొదుపు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ మోహన్ కుమార్ పాల్గొన్నారు.

సిఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు భరోసా

జిల్లాలోని రెండు పారిశ్రామిక యాజమాన్యాలు ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పించారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో గుడిపాల మండలంలోని శ్రీ వెంకటేశ్వర గ్రానైట్ పరిశ్రమల యజమాని ఆధ్వర్యంలో ఎన్ నాగజ్యోతి సుమారు రూ.61,500లు విలువ చేసే కంప్యూటర్ పరికరాలు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం యాదమరి మండలం నరవరం అరుంధతి వాడకు చెందిన టీ.తేజశ్రీ, వారణాసిలో ఐఐటి చదువుతున్నదని, నిరుపేదలైన వారికి కలెక్టర్ చొరవతో కుప్పం రత్నం గ్రానైట్ సంస్థ వారి ఆధ్వర్యంలో రూ.80 వేలు విలువ చేసే లాప్‌టాప్‌ను అందజేశారు.

నకిలీ ఫోన్లు వస్తున్నాయి.. నమ్మకండి

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు మున్సిపాలిటీ నుండి పట్టణంలోని పన్ను చెల్లింపుదారులకు పన్నులు చెల్లించాలంటూ నకిలీ ఫోన్లు వస్తున్నాయని వాటిని పట్టణ ప్రజలు నమ్మవలసిన పనిలేదని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి సోమవారం ఓప్రకటనలో తెలిపారు. అపరచిత వ్యక్తుల నుండి 93902 75901 ఫోన్ నెంబర్ ద్వారా పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు ఫోన్లు చేసి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతున్నారని మీరు బకాయి ఉన్న ఇంటి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్సులను ఈ నెంబరుకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. పట్టణ ప్రజలు ఇలాంటి ఫోన్లను నమ్మవద్దని పన్నులు చెల్లింపు కోసం కార్యాలయంలోనే సంప్రదించాలని ఎవరికీ ఎలాంటి ఫోన్‌పేలు చేయొద్దని తెలిపారు. ప్రజలు ఎవరు 93902 75901 నెంబర్‌కు డబ్బులు చెల్లించవద్దని తెలిపారు.

ఇంద్ర ఏసీ బస్సు ఛార్జీలు తగ్గింపు: డిఎం

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు, మదనపల్లి, తిరుపతి, విజయవాడ మధ్య నడుస్తున్న ఇంద్ర ఏసీ బస్ ఛార్జీలు తగ్గిస్తున్నట్లు పుంగనూరు ఆర్టిసి డిపో మేనేజర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. శీతాకాలం దృష్ట్యా పుంగనూరు నుండి విజయవాడకు నడుస్తున్న ఇంద్ర ఏసీ బస్సులో 10 శాతం ఛార్జీలు తగ్గిస్తున్నట్లు చెప్పారు. పుంగనూరు నుండి విజయవాడకు ఇంద్ర ఏసి బస్సు గతంలో రూ.1280లు ఛార్జి వసూలు చేస్తుండగా ప్రస్తుతం కొత్తఛార్జి రూ.1165లు మాత్రమే చెల్లించవలసి ఉంటుందన్నారు. పుంగనూరు, మదనపల్లి, వాయల్పాడు, పీలేరు, భాకరాపేట పరిసర ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఇంద్ర ఏసీ బస్సులు ఆదరించవలసిందిగా ఆయన కోరారు. తగ్గించిన చార్జీలు ఈనెల 17వ తేదీ నుంచి అమలులోకి వస్తాయన్నారు.

పాలి హౌస్ సాగుతో అధిక దిగుబడులు

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి -కుప్పం: పాలిహౌస్ సాగుతో రైతులు అధిక దిగుబడులను పొందవచ్చని, పాలిహౌస్ సాగకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ప్రతి రైతు ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం వైపు దృష్టి సారించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం హార్టికల్చర్ హబ్‌లో హార్టికల్చర్ రైతులకు పాలి హౌస్ సాగుపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మునిరత్నం ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ.. పాలిహౌస్ వ్యవసాయం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ఉష్ణోగ్రత, తేమ, కాంతి వంటివి నియంత్రించడం వల్ల పంటల పెరుగుదల మెరుగ్గా ఉంటుందన్నారు. సీజన్‌తో సంబంధం లేకుండా ఏడాది పొడవునా పంటలు పండించుకోవచ్చని నాణ్యమైన, ఆకర్షణీయమైన రంగుతో కూడిన పంటలు వస్తాయన్నారు. పంట దిగుబడి పెరగడంతోపాటు తెగుళ్లు, వ్యాధులు, ప్రతికూల వాతావరణం నుంచి పంటలకు రక్షణ లభిస్తుందన్నారు. ఎక్కువ లాభాలు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను పండించడం ద్వారా రైతులకు ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతులతో నీటి వినియోగం తగ్గుతుందన్నారు. పాలిహౌస్ సాగుకు ప్రభుత్వాలు సబ్సిడీలు అందిస్తున్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాలిహౌస్ సాగుపై రైతులకు మరింత అవగాహన కల్పించేందుకు హార్టికల్చర్, అగ్రికల్చర్ సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు, వైస్ ఛైర్మన్ శరవణ, సింగల్ విండో ఛైర్మన్ కృష్ణమూర్తి, కార్పొరేషన్ డైరెక్టర్ మణి, సర్పంచ్ సంతోష్, రెస్కో డైరెక్టర్ అర్ముగం, ఏడిహెచ్ పల్లవి, వ్యవసాయ అధికారులు కోటేశ్వరరావు, డింపు ప్రియా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): చిత్తూరు జిల్లాలో రబీ 2025-26గాను జిల్లాకు సరిపడే యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ తెలిపారు. రైతులు పండించే అన్ని పంటలకు అవసరమైన 20183 మెట్రిక్ టన్నుల యూరియాఎరువు పంపిణీకి ప్రణాళిక చేయడమైనదని తెలిపారు. అక్టోబర్ 1 నాటికి 2047 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభనిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఈనెల 31 వరకు చిత్తూరు జిల్లాలో మొత్తం 5747 మెట్రిక్ టన్నుల అవసరం కాగా, ఇప్పటికే 6617 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ ఆఖరికి ఇంకా 600 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నదని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి ఎరువుల కొరత లేదని తెలిపారు. నూతనంగా రూపొందించిబడిన సాంకేతికంగా అభివృద్ధి పరచిన నానో యూరియా, నానో డి.ఎ.పి ఎరువులను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఇవి సాంప్రదాయ ఎరువులకు నూరు శాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సాహిస్తున్నాయన్నారు. ఎరువులను కొనుగోలు చేయునప్పుడు బస్తాపై ముద్రించిన ఎంఆర్‌పి ధరలను చూసుకుని దాని ప్రకారం చెల్లించాలని రసీదు పొందాలని రైతులకు సూచించారు.

చేపల చెరువు వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

చేపల చెరువు వేలం

రూ.1,26,000 ఆదాయం

ప్రజాశక్తి -బంగారుపాళెం: చేపల చెరువు వేలం ద్వారా 1లక్షా26 వేల రూపాయల ఆదాయం వచ్చిందని డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం పేర్కొన్నారు. మండలంలోని పాలేరు పంచాయతీలో చిల్లా మల్ల చెరువు చేపల వేలం పాట పంచాయతీ అభివృద్ధి అధికారి మధు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ చేపల చెరువుకు ఆరు నెలల వ్యవధికి 1లక్షా26 వేల రూపాయలు ఆదాయం వచ్చింది. హెచ్చుపాట దారునికి 2026 జనవరి నుండి జులై వరకు చేపలు పట్టుకుని విక్రయించుకునేందుకు అను మతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచి విజయ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వర ఆలయ హుండీ లెక్కింపు

ఆదాయం రూ.3 లక్షల 569

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు పట్టణంలో గంగమ్మ గుడి వీధిలో వున్న కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం హుండీ లెక్కింపు మదనపల్లి ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్ ఆధ్వర్యంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. 3లక్షల569 రూపాయలు ఆదాయం లభించిందని తెలిపారు. గతంలో ఆగస్టు 10వ తేదీ హుండీ లెక్కించారు. ఆగస్టు 11వ తేదీ నుండి డిసెంబరు 15వ తేదీ వరకు దాదాపు నాలుగు నెలలకు సంబంధించిన హుండీ లెక్కించారు. ఈ నాలుగు నెలలకు ఆదాయం మూడు లక్షల 569 రూపాయలు, బంగారు 7గ్రాములు, వెండి.162 గ్రాములు వచ్చినట్లు టెంపుల్ ఈవో కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోపలమనేరు ఈవో కమలాకర్, భాస్కర్ రెడ్డి, అర్చకులు చంద్రమౌళి, శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం ఛైర్మన్ మురళి, వారి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

దుర్వాసులుకు నివాళి

ప్రజాశక్తి -కార్వేటినగరం : మండల పరిధిలోని ఆల్లత్తూరు గ్రామంలో ఈడిగపల్లెలో వైసిపి నాయకులు దుర్వాసులు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. దుర్వాసులు మృత దేహానికి మాజీ మంత్రి నారాయణ స్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. దుర్వాసులు మృతి వైసిపికి తీరని లోటు అన్నారు. ఎంపీపీ లత బాలాజీ, సర్పంచ్ ధనంజయ వర్మ, ధన శేఖర్ వర్మ, పట్టాభిరెడ్డి, పురంధర్ స్థానిక సర్పంచ్ పుష్పాంజలి, సర్వీసులు ధర్మయ్య , మునిరాజు, చిట్టి, మాధవ నాయుడు, వైసిపి నాయకులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

వాకర్స్ అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : నగరి వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం ఉదయం స్థానిక పెన్షనర్స్ భవనంలో ఏర్పాటుచేసిన వాకర్స్ సమావేశంలో సభ్యులందరూ కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రామచంద్రన్, అధ్యక్షులుగా విశ్రాంత ఈవోపీఆర్డీ టి.లక్ష్మీపతి, ఉపాధ్యక్షులుగా సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శిగా మనోహర్‌నాయుడు, కార్యదర్శిగా రాజశేఖర్, ఉపకార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా కుప్పయ్య, సలహాదారుగా డాక్టర్ భక్తవత్సలం నియమితులు కాగా కార్యవర్గ సభ్యులుగా రమేష్, రవి, సోమసుందరం, పాండు, ఉమాపతి, సతీష్, గోపి, మణి, మురుగన్, వేలు నియమితులయ్యారు. నూతన కమిటీకి సభ్యులు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్ తరపున ఆరోగ్యపరమైన సదస్సులు నిర్వహణ, పలుసేవా కార్యక్రమాలు చేపట్టడంలో కమిటీ ముందడుగు వేస్తోందన్నారు.

నక్కల కాలనీ సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి -కుప్పం: దాసేగానూరు నక్కల కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ చిట్టిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఎస్టీ కాలనీలో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎస్టిలకు కనీస వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ఆధార్, రేషన్, ఓటరు కార్డులతో పాటు ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని, ఓసారి కాలనీలో పర్యటిస్తే అక్కడి దుర్భర పరిస్థితులు తెలుస్తాయని తహశీల్దారును కోరగా వెంటనే కాలనీలో పర్యటించి సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు దేవరాజు మాదిగ, రవి నాయక్, మురుగేష్, నాగభూషణం పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో హెల్పర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -శాంతిపురం : శాంతిపురం మండలం సంతూర్ వద్ద విద్యుత్ షాక్‌తో చౌడంపల్లికి చెందిన హెల్పర్ పురుషోత్తం తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో పురుషోత్తం వీపు, కాలు కాలి పోవడంతో స్థానికులు చికిత్స నిమిత్తం పిఈఎస్ ఆసుపత్రికి తరలించారు. దండికుప్పం విద్యుత్ సబ్ స్టేషన్లో హెల్పర్‌గా పనిచేస్తున్న పురుషోత్తం సంతూర్ వద్ద రైతులకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కనెక్షన్ ఇస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. పురుషోత్తం పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నిరుపయోగంగా వదిలేశారు..!

- శిథిలావస్థలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయం
- స్పందించని అధికారులు

ప్రజాశక్తి - రొంపిచర్ల: చెత్త నుండి సంపద తయారు చేసేందుకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెత్త నుండి ఎరువులు తయారుచేసే విక్రయించి సంపద ఆర్జించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కేంద్రం నిరుపయోగంగా మారింది. లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన ఈ కేంద్రం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. అధికారులు దీనిపై దృష్టి సారించకపోవడంతో ప్రభుత్వం లక్ష్యం నీరుగారుతోంది. మద్యం ప్రియులకు నిలయంగా మారింది. దీంతో చెత్త సేకరణ కేంద్రం అపరిశుభ్రమై శిథిలావస్థకు చేరుకుంది. అందులో ఏర్పాటు చేసిన యంత్ర పరికరాలు సైతం తుప్పుపట్టి నిరుపయోగ స్థితికి చేరుకున్నాయి.

నిరుపయోగంగా వదిలేశారు..

రొంపిచర్ల మండల పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా మారింది. ఉపాధి హామీ నిధులు మూడు లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన ఈ డంప్ యార్డులో రొంపిచర్ల గ్రామ పంచాయతీలోని 1789 గృహాల నుంచి సేకరించే తడి, పొడి చెత్త నుండి సంపద తయారు చేయడానికి నిర్మించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది.

శిథిలావస్థలో పరికరాలు

ఈ కేంద్రంలో చెత్త తయారీ యంత్రం, పరికరాలు పాడైపోయాయి. పొడి చెత్త నుంచి ఎరువుల తయారీకి 15 డ్రై పిల్లర్లను నిర్మించారు. తడి చెత్త ఇతర వ్యర్థాల నుంచి వర్మి కంపోస్టు ఎరువులు తయారు చేయడానికి 18 పిల్లర్లు నిర్మించారు. ప్రస్తుతం అవన్నీ నిరుపయోగంగా మారాయి.

అసాంఘిక కార్యకలాపాలకు నిలయం

పెద్ద నిర్మాణానికి కేటాయించిన ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ కేంద్రం ప్రస్తుతం మూత పడడంతో శిథిలావస్థకు చేరుకుంది. స్థానికులు మద్యం బాటిళ్లను తాగి ఈ కేంద్ర పరిసరాల్లో పడవేస్తున్నారు. దీనికి తోడు అసాంఘిక కార్యకలాపాలకు సైతం నిలయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఈ చెత్త సేకరణ సంపద కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారిన చెత్త సేకరణ కేంద్రం

వరి ధాన్యంపై ఏనుగుల గురి!

- తీవ్ర నష్టంతో రైతుల ఆందోళన
- చర్యలు తీసుకోకుంటే పోరాటం చేస్తామని రైతుల హెచ్చరిక

ప్రజాశక్తి -సోమల: మండలంలోని రెండు పంచాయతీల పరిధిలో నాలుగు గ్రామాల రైతులకు చెందిన పంట పొలాలపై రాత్రి వేళల్లో ఏనుగులు దాడులు చేస్తూ వారం రోజులుగా మూడు ఏనుగులు బీభత్సం సృష్టిస్తున్నాయి. సోమల, ఇరికిపెంట పంచాయతీలలో రైతుల పంటలపై దాడులు చేస్తూ వరి, టమోటా ,కొబ్బరి ,మామిడి చెట్లను విరిచి వేస్తూ నష్టం కలిగిస్తున్న ఏనుగులు, రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి నూర్పిడి చేసి ఎండబెట్టేందుకు బండలపై పోసి ఉన్న వరి ధాన్యం కుప్పలపై పడి తిన్నంత తిని మిగిలిన ధాన్యాన్ని చిందర వందర చేసి ధాన్యంపై కప్పి ఉంచిన వేల రూపాయల విలువ చేసే ప్లాస్టిక్ పట్టలను ఎందుకూ పనికి రాకుండా చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో ఎర్ర మిట్ట గ్రామానికి సమీపంలోని బండపై కంచర్ల రామచంద్ర, వెంకట రామా నాయుడు, చంద్రన్న, హుస్సేన్ అనే రైతులు బండపై ఆరబోసిన వరి ధాన్యాన్ని తిన్నంత తిని చివరకు ధాన్యం మొత్తాన్ని చిందరవందర చేసి ప్లాస్టిక్ పట్టలను చింపివేసి అటుధాన్య నష్టాన్ని ఆర్థిక నష్టాన్ని కలిగించాయి. రామచంద్ర కు చెందిన ఆరు మూటలు వడ్లు తినేసి 8వేల రూపాయల విలువ చేసే నాలుగు పట్టలను చింపివేశాయి. వెంకట రామానాయుడు కు చెందిన వరి ధాన్యం నాలుగు మూటలు తిన్నాయి. 4000 రూపాయల విలువ చేసే రెండు ప్లాస్టిక్ పట్టలను ధ్వంసం చేశాయి. చంద్రన్న, హుస్సేన్ రైతులకు చెందిన వరి ధాన్యాన్ని బండ మొత్తం చిందరవందర చేశాయి. నారు పోసినప్పటినుండి పంట నూర్పిడి చేసి ఇంటికి చేర్చే దాకా రైతు ఆర్థిక పెట్టుబడి పెట్టి చివరకు ఇంటికి చేర్చే సమయానికి ఏనుగుల దాడిలో పంటలు నష్టపోవాల్సి రావడంతో అటవీ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏండ్ల తరబడి మండలంలో ఏనుగుల సమస్య ఉన్నా ఏనుగులతో రైతులు పంట నష్టపోవడం ఒక్కోసారి మనుషుల ప్రాణాలు తీయడం ఏనుగులు కూడా మరణిస్తున్నాయి. కంటి తుడుపుగా పంట నష్టం పరిహారం అందజేస్తూ రైతులకు తాత్కాలిక ఉపశమనం అంద జేస్తున్నారు. పచ్చని పంటలతో కళకళలాడే వ్యవసాయ భూము లను ఏనుగుల దాడుల నేపథ్యంలో బీడు భూములుగా మార్చాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్న తమకు ఏనుగుల వల్ల ఆర్థికంగా నష్టం కలుగుతూ అప్పులు చేసి తెచ్చిన పెట్టుబడులకు ఎలా తిరిగి చెల్లించాలో తెలియని పరిస్థితి ఏర్పడుతోందని, సోలార్ కంచె ఏర్పాటు చేయడమో, ఈ ప్రాంతంలో తిరుగుతున్న ఏనుగులను దూర ప్రాంతాలకు తరిమివేయడం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనా అధికారులు దీనిపై పూర్తిస్థాయిలో ఏనుగుల నివారణ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి: తహశీల్దారు

మాట్లాడుతున్న తహశీల్దారు మధుసూదన్

ప్రజాశక్తి -సోమల: ఐదు సంవత్సరాల లోపు వయసు వున్న చిన్నారు లకు ఈనెల 21వ తేదీ ఆది వారంనిర్వ హించ నున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని తహశీల్దారు మధుసూదన్ పిలుపునిచ్చారు. పోలియో రహిత సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని తహశీల్దారు సూచించారు. అన్ని శాఖల అధికారులు, వైద్య సిబ్బంది సమావేశ మందిరంలో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై మండలంలో వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేసేలా చూడాలని ఎంపీడీవో సివిఎస్‌వి ప్రసాద్ కోరారు. సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు1308 మందికి 22 పోలింగ్ కేంద్రాలు, కందూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో1134 మంది పిల్లలకు19 పోలింగ్ కేంద్రాలు, పెద్ద ఉప్పరపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలో 1077 మంది చిన్నారులకు 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని వైద్యాధికారులు జయసింహ, విజయలక్ష్మి, సిహెచ్ఓ అమరనాథ్, ఉదయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీదేవి, శ్రీనివాసులు రెడ్డి, ఎంఈఓలు విజయకుమారి శివరత్నమ్మ, ఐసిడిఎస్ సూపరువైజర్ హరిత, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, అంగన్‌వాడీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారుల నుండి సమస్యలు స్వీకరిస్తున్న తహశీల్దారు

సమస్యలు త్వరగా పరిష్కరించాలి: తహశీల్దారు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : అర్జీదారుల సమస్యలు వెంటనే పరిష్క రించాలని తహశీల్దారు లోక నాథ పిల్లై అధికారు లను ఆదేశించారు. ఎస్ఆర్‌పురం మండల తహశీల్దారు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జీదారులు తెలిపిన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని తహశీల్దారు లోకనాథ పిల్లై రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పొజిషన్ సర్టిఫికెట్‌కు 2, ముటేషన్‌కు 2, రేషన్ కార్డుకు 3, దారి సమస్యలపై 4, బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్‌కు 4, అడంగల్, వన్ బి 3 అర్జీలతో కలిసి మొత్తం 18 అర్జీలు వచ్చాయని తెలిపారు. అందులో 3 సమస్యలు అక్కడి కక్కడే పరిష్కారం కాగా మిగిలినవి దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని నెల్లపల్లి జడ్పీ హైస్కూల్లో బాల్యవివాహాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపరువైజర్ అనురాధ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు చేస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు కొన్ని కుటుంబాల్లో బాల్య వివాహాలు చేస్తున్నారని వాటిని విడనాడాలని కోరారు. లింగ వివక్ష, చైల్డ్ ట్రాఫికింగ్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుబ్బరత్నమ్మ, సూపర్వైజర్ లు అనురాధ, సంగీత, ఐసిపి ఎస్ కౌన్సిలర్ లు ఉషారాణి, ఉమా, పలువురు అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపంజాణి: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల బాలికల ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ ఉమారాణి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8,9 తరగతులు చదువుతున్న బాలికలకు బాల్య వివాహ్ ముక్తాభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు 18, బాలురులకు 22 సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు చదివించాలన్నారు.

హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌ను కలిసిన చిన్న రాయల్

కేకే శ్రీనివాస్ రావును సన్మానిస్తున్న చిన్నరాయల్

ప్రజాశక్తి -పుంగనూరు: రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నూతనంగా నియమితులైన కేకే శ్రీనివాస్ రావును పుంగనూరు జనసేన నాయకులు సోమవారం కలసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరి హౌసింగ్ కార్పొరేషన్‌లో పుంగనూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి సిరివెలు చిన్న రాయల్ సోమవారం కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరి ప్రసాద్‌తో పాటు పుంగనూరు ఇన్‌ఛార్జ సిరివేలు చిన్నా రాయల్, పీలేరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి బెజవాడ దినేష్ , తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోతుల సాయినాథ్ , పుంగనూరు నియోజకవర్గ నాయకులు కోలా సోమశేఖర్ పాల్గొన్నారు.

సంక్రాంతి వరకు సమయమివ్వండి

ఆర్డీవోకు ఉత్సవ నిర్వాహకుల వినతి

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న ఉత్సవ నిర్వాహకులు

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : జాతీయర రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డును ఆనుకొని ఉన్న మండపాలు, ఆలయాలు, విగ్రహాలు ఈ నెల 17వ తేదీన తొలగిస్తామని ఆర్డీవో అనుపమ సంబంధీకులకు నోటీసులు అందించిన విషయం విదితమే. ఇలా తొలగించే వాటిలో కొండచుట్టు మండపం ఉంది. ప్రతి ఏడాది కొండచుట్టు మండపం వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా ఉత్సవాలు జరగడం పరిసర గ్రామాల నుంచి 21 దేవతలు ఊరేగింపుగా వచ్చి ఇక్కడ సందింపు చేసుకోవడం పరిపాటి. ఈ వేడులకు ఇంకా నెల గడువే ఉండటంతో అప్పటివరకు కొండచుట్టు మండపం తొలగించకుండా గడువు ఇప్పించాలని ఉత్సవ నిర్వాహ కులు, స్థానికులు కలిసి సోమవారం ఆర్డీవో అనుపమకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అనాదిగా ఈ ఉత్సవాలు నిర్వహించే వంశస్థులైన మణి గండ మాట్లాడుతూ 600 యేళ్ల చరిత్ర ఉన్న ఈ మండపం వద్ద శతాబ్దాల తరబడి సంక్రాంతి పండుగ సందర్భంగా దేవతల సందింపు కొనసాగుతోందని ఈ వేడుకలు అయిన తర్వాత తొలగించాలని ఆర్డీవోకు తెలిపారు. ఈ మండపాన్ని వచ్చే నెల 20వ తేదీ వరకు తొలగించవద్దని అనుమతి ఇవ్వాలని కోరారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశానుసారం న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలి

కలెక్టర్‌కు రోడ్డు విస్తరణ బాధితల వినతి

ప్రజాశక్తి -పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట గ్రామంలో రోడ్డు విస్తరణలో భాగంగా గృహాలు, ఉపాధి కోల్పోతున్న నిరుపేదలు, చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని విస్తరణలో నష్టపోతున్నా బాధితులు సోమవారం చిత్తూరులో గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కు వినతి పత్రం అందించినట్లు బాధితులు తెలిపారు. వారి కథనం మేరకు చిరు వ్యాపారిని నమ్ముకున్న తాము ఉపాధి కోల్పోతామని ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని గ్రామస్తులు , వ్యాపారస్తులు కలెక్టరుకు విన్నవించినట్లు వారు తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు .

గ్రామాల అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- రామకుప్పం: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. మండలంలోని రామాపురం తండాలో సోమవారం వైసిపి నుంచి టిడిపిలోకి పలు కుటుంబాలు చేరాయి. వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామాలు దశ,దిశ అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. రామాపురం తండాలో టిడిపి కంచుకోటగా, మరి ఇతర పార్టీలకు చోటు లేకుండా నిలిచారని గ్రామస్తులను అభినందించారు. గ్రామంలోని సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మునుస్వామి నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్ పాల్గొన్నారు.

ఎస్‌టియు రాష్ట్ర అదనపు కార్యదర్శిగా పురుషోత్తం

ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన పురుషోత్తం

ప్రజాశక్తి -యాదమరి: ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా యాదమరి మండలానికి చెందిన పురుషోత్తంను ఎన్నుకున్నారు. కడప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆ సంఘం రాష్ట్ర శాఖ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ ఎన్నికలలో చిత్తూరు జిల్లాకు సముచితస్థానం లభించిందని ఎస్‌టియు చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా సీనియర్ నాయకులు పురుషోత్తం, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దేవరాజులు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిగా యువరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సంఘ అభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గంటా మోహన్, హేమచంద్రారెడ్డి , మునెప్ప మొదలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇలియాస్ బాషా, ఆర్థిక కార్యదర్శి పురుషోత్తం, సంఘ నాయకులు, చంద్రన్, పరంధామ, సుబ్రహ్మణ్యం పిళ్ళై, కమలాపతి, రంగనాథం, మధుబాబు, ఢిల్లీ ప్రకాష్, లక్ష్మీపతి, భువనేశ్వర్ రెడ్డి, పెద్దబ్బ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

అభివృద్ధిపై దృష్టి సారించాలి

- మండల సమావేశంలో అధికారులకు ఎంపీపీ లతా బాలాజీ సూచన

ప్రజాశక్తి -కార్వేటినగరం : మండల శాఖ అధికారులు అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎంపీపీ లతబాలాజీ పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లతబాలాజీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రించాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు లబ్ధిదారులు ఇచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరిం చాలన్నారు. సింగిల్ విండో ఛైర్మన్ ఎం జనార్దన్ రాజు మాట్లాడుతూ రైతులకు క్రాఫ్ లోన్లు బంగారంపై లోన్లు సహకార సంఘం అందిస్తుందని వీటిని రైతులు సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొల్లాగుంట గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, దోమలు విపరీతంగా వున్నాయని వాటిని అరికట్టాలని మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి అధికారులను కోరారు. విద్యుత్ లైన్లు బస్సులకు తగిలే విధంగా ఉన్నాయని ఈ సమస్య పరిష్కరించాలని ఎంపీటీసీ శ్రీనివాసులు రెడ్డి విద్యుత్ ఏఈని కోరారు. సర్పంచ్ ధనంజయ వర్మ మాట్లాడుతూ విజయమాంబపురం వద్ద ఉన్న పాత ప్రాథమిక పాఠశాల నిరుపయోగంగా ఉందని ఆ స్థానంలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని ఎంఈఓ విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంఈఓ స్పందిస్తూ మండల ఎంపీపీ రివాల్యుయేషన్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 21 వతేది పల్స్ పోలియోను విజయవంతం చేయాలని సర్పంచులు, ఎంపీటీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వైద్య అధికారి డాక్టర్ భువనేశ్వరి కోరారు. గోపిశెట్టిపల్లిలోని యూపీ పాఠశాల భవనం ఖాళీగా ఉందని అందులో లైబ్రరీ ఏర్పాటు చేయాలని సర్పంచ్ కరుణశ్రీ ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లారు. మేకలు, గొర్రెలు పశువులకు నత్తల నివారణ మందులు పశువైద్యాధికారి హరికుమార్ పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపడు తారని ఏఈ భానుప్రియ అన్నారు. ఈ సమావేశంలో పోలీస్ ఎక్సైజ్, ఆర్అండ్‌బి ఆర్‌టిసి శాఖ అధికారులు గైర్హాజరు కావడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి లతా బాలాజీ

క్రైం న్యూస్

స్కూటర్లు ఢీ

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-చౌడేపల్లి: రెండు స్కూటర్లు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డ సంఘటన చౌడేపల్లి మండలంలో సోమవారం చోటు చేసుకుంది. చౌడేపల్లి తిరుపతి ప్రధాన రహదారిలో ఆమెని గుట్ట సమీపంలోని పెట్రోలు బంకు వద్ద ఎదురుగా వస్తున్న రెండు స్కూటర్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చౌడేపల్లికి చెందిన మోహిత్ (25), పుంగనూరు మండలం బండ్లపల్లికి చెందిన గిరి (55)కు గాయా లయ్యాయి. గాయపడ్డ వీరిని స్థానికులు చౌడేపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇక్కడ వారి పరిస్థితి విషమించడంతో మదనపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

15 మద్యం బాటిళ్లు స్వాధీనం

వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి -కార్వేటినగరం: చింత మండి వద్ద అక్రమంగా మద్యం కలిగిన వ్యక్తిపై దాడి నిర్వహించి 15 మద్య బాటిళ్లు స్వాధీనం చేసుకుని, వ్యక్తిపై కేసునమోదు చేశామని ఎస్ఐ తేజశ్వనీ పేర్కొన్నారు. పాలసముద్రం మండలానికి చెందిన వి సుబ్రమణ్యం చింత మండి క్రాస్ వద్ద గత కొంత కాలంగా అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు అందిన రహస్య సమాచార మేరకు సిబ్బందితో ఆకస్మికంగా దాడులు నిర్వహించి అతని వద్ద ఉన్న 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమంగా మద్యం, సారా, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు అమ్ముతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి గ్రామాల్లో ఎలాంటి గొడవలు లేకుండా చూడాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

పలమనేరు అర్బన్ సిఐగా కె మోహన్ రెడ్డి



ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు మండలం అర్బన్ సిఐగా కె .మోహన్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత నెలలో సీఐ మురళీమోహన్ చిత్తూరుకు బదిలీ కాగా ఆయన స్థానంలో నేడు మోహన్ రెడ్డి సిఐగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. పలమనేరు మండల పరిధిలో రోడ్ సేఫ్టీ, లా అండ్ ఆర్డర్ పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఆర్‌టీసీ బస్టాండు ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు ఆర్‌టిసి బస్టాండ్‌ను సోమవారం డిపో మేనేజర్ అల్తాఫ్ బాషా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ఏరియాలో మరుగుదొడ్లు నిర్వహణలో అపరిశుభ్రత, టు వీలర్ పార్కింగ్ , ఫ్యాన్సీ, టీ, కాఫీ, కూల్ డ్రింక్స్ షాపులలో అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ప్రయాణికుల నుండి ఫిర్యాదులు రావడంతో తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

భవిత కేంద్ర విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: జిల్లాస్థాయి పారా ఒలంపిక్స్ పోటీలలో గంగాధర నెల్లూరు భవిత కేంద్రం విద్యార్థి ఆర్. మహేందర్ మొదటి బహుమతి గెలుచుకొని రాణించారని ఎంఈఓ లు ఆంజనేయ శెట్టి, గుణశేఖర్ రెడ్డిలు తెలిపారు. చిత్తూరు నగరంలో ఈనెల 12వ తేదీ జిల్లాస్థాయి పారా ఒలంపిక్స్ పోటీల్లో భాగంగా భవిత కేంద్రంలో చదువుతున్న బుద్ధి మాంద్యం కలిగిన 8వ తరగతి విద్యార్థి మహేందర్ షాట్ పుట్ పోటీల్లో పాల్గొని మొదటి బహుమతి కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా చిత్తూరు లో జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణ, కోఆర్డినేటర్ మధు చేతులు మీదుగా గోల్డ్ మెడల్ తోపాటు ప్రశంసా పత్రాన్ని మహేందర్ అందుకున్నారని వారు చెప్పారు. శరీరానికి మాత్రమే వైకల్యం అని ఒలంపిక్స్ పోటీల్లో ఏమాత్రం తీసిపోమని మహేందర్ నిరూపించి గంగాధర నెల్లూరు భవిత కేంద్రంకు ప్రత్యేక గుర్తింపు తీసుకుని వచ్చినందుకు ఎంఈఓ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టి టీచర్లు పుష్పావతి, వరదారెడ్డి పాల్గొన్నారు.

పుంగనూరు: జిల్లాస్థాయి పారా ఒలింపిక్స్ లో పుంగనూరు మండల దివ్యాంగ విద్యార్థులు మొదటి స్థానం సాధించారని ఎంఈవో నటరాజ్ రెడ్డి తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు జిల్లా పారా ఒలంపిక్ లో మొదటి స్థానం సాధించడంతో సోమవారం స్థానిక భవిత భవనంలో వారిని అభినందించారు. ఈనెల 12వ తేదీ జరిగిన జిల్లా స్థాయి పారా ఒలిపిక్స్ లో పుంగనూరు మండల భవిత పాఠశాలలో చదువుతున్న నందకిషోర్ లాంగ్ జంప్‌లో మొదటి స్థానం , రన్నింగ్, షాట్ పుట్‌లో రెండవ స్థానంలో గెలుపొందారు. జడ్పీహెచ్ఎస్ గూడూరు పల్లె పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గౌతమ్ రన్నింగ్, షాట్‌పుట్ ,లాంగ్ జంప్ లో మొదటి స్థానంలో గెలుపొందారు. జడ్పీహెచ్ఎస్ ఈడిగ పల్లె పాఠశాలకు చెందిన స్నేహ షాట్ పుట్‌లో మూడవ స్థానంలో రాణించారు. ఈ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పారా ఒలంపిక్ పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. అభినందన కార్యక్రమంలో ఎంఈఓ 2 రెడ్డన్న శెట్టి పాల్గొన్నారు. జడ్.పి. హెచ్.ఎస్ ఈడిగపల్లె పాఠశాల ప్రధానోపాధ్యా యులు రెడ్డమ్మ, జడ్పీహెచ్ఎస్ గూడూరు పల్లె ప్రధానోపాధ్యాయులు మహేష్ నారాయణ పిల్లలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిత పాఠశాల ఉపాధ్యా యులు వెంకటరమణ , అరుణమ్మ, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ రాధిక, ఫిజియో థెరపిస్ట్ హేమలత ,చిత్ర పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి- రామకుప్పం: స్వయం సహాయక సంఘ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు సీసీలు, మహిళలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరాణా దుకాణాలు , బ్యూటీ పార్లర్లు, హోటళ్ళు, ఎలక్ట్రానిక్ అప్లయన్సెస్, చేనేత కార్మికులు తదితర వాటికి బ్యాంకు రుణాలు అందుతున్నాయన్నారు. ఈ అవకాశాన్ని మహిళా సంఘం లోని సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత నారాయణ చారి, కార్యదర్శి కామరాజు నాయక్, నర్సింహులు, ఎంపీపీ సులోచన గురప్ప, సీతాపతి, రామ్మూర్తి ,చలపతి, రఘు, రవి రెడ్డి, విజయ్,నందా రెడ్డి, అల్లి శీన అవినాష్, మంజునాథ్, అదిల్, సురేష్, భాస్కర్, ఆంజ నేయప్ప, అలివేలమ్మ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహానికి విశేష పూజలు

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం టిడిపి కార్యాలయంలో సోమవారం ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి కూటమి నేతలు విశేష పూజలు చేశారు. ఎన్టీఆర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్‌టిఆర్ కృషి చేశారని నేతలు కొనియాడారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి నియోజకవర్గ వికలాంగుల సమైక్య అధ్యక్షుడు మురళి పాలాభిషేకం చేశారు. వికలాంగుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మునస్వామి, వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, కామరాజు నాయక్ పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయుల పరిచయ సమావేశం

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రం లోని ఎలిమెంటరీ మోడ ల్ స్కూల్‌లో డీఎస్సీ-2025 ద్వారా నియమితులైన నూతన ఉపాధ్యాయుల పరిచయ సమావేశం శనివారం నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు కేటాయించిన 54 మంది నూతన ఉపాధ్యా యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, హాజర య్యారు. యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసులు, మోహన్ ప్రకాష్, శశి కుమార్, ఎస్టీయూ నాయకులు రాజగోపాల్ రెడ్డి, జనార్దన్ గుప్తా, చైతన్య చారి పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి బోధించాలని సూచిం చారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి కీలకమని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

నూతన ఉపాధ్యాయుల పరిచయంతో పాటు పరస్పర అనుభవాల పంచుకోవడంతో సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.